క్లుప్తంగా

నెరవేరిన పేదల కల



ఆరవల్లిపాడులో ఎలక్ట్రికల్ ప్రభపై శ్రీధర్

దొనకొండ: సంక్షేమ పథకాలతో పేదల కల నెరవేరుతోందని ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరుడు మద్దిశెట్టి శ్రీధర్ అన్నారు. మండలంలోని ఆరవల్లిపాడు శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వాముల తిరునాల సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు కన్నెధార వెంకట సుబ్బయ్య, బాపనపల్లి శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ ప్రభను శుక్రవారం రాత్రి ఆయన తిలకించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి 2019 ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చారని, ఇలాంటి ముఖ్యమంత్రిని మళ్లీ మనందరం కలిసి గెలిపించుకోవాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో ప్రతి కార్యకర్త విభేదాలు లేకుండా కలిసి మెలిసి పని చేయాలన్నారు. ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, జెడ్పీటీసీ సభ్యుడు మురికిపూడి సుధాకర్, జిల్లా యువ జన విభాగం అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్‌రెడ్డి మాజీ కన్వీనర్ కందుల నారపురెడ్డి, వైస్ ఎంపీపీ మిట్టా కోటిరెడ్డి, వడ్లమూడి వెంకటాద్రి, సర్పంచ్ బాపనపల్లి శ్రీను, కన్నెధార వెంకట సుబ్బయ్య పాల్గొన్నారు.

నేడు బంజారా సేవా సంఘ సమావేశం

యర్రగొండపాలెం: ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ సమావేశం ఆదివారం స్థానిక బీఆర్ అంబేడ్కర్ భవన్‌లో నిర్వహించనున్నట్లు ఆ సంఘ ప్రతినిధులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2.30 గంటలకు జరిగే ఈ సమావేశానికి బంజారా సంఘీయులు హాజరు కావాలని కోరారు.

నిర్మలా కాన్వెంట్ విద్యార్థి ప్రతిభ

పొదిలి: స్థానిక నిర్మలా కాన్వెంట్‌లో ఏడో తరగతి చదువుతున్న వి.యోజిత్ సాయి ప్రవీణ్‌కుమార్ జాతీయ స్థాయిలో నిర్వహించిన ఆల్ ఇండియా మాథ్స్ అండ్ సైన్సు టాలెంట్ టెస్టులో నాలుగో ర్యాంకు పొందాడు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ రూబీ, హెడ్ మిస్ట్రెస్ సిస్టర్ రాణి, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు ఎం.సుధీర్‌లు ప్రవీణ్‌కుమార్‌ను అభినందించారు.

బ్రహ్మంగారి మఠానికి ప్రత్యేక బస్సులు

పొదిలి: వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన ఉత్సవాల సందర్భంగా స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నుంచి, బ్రహ్మంగారి మఠం వరకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. పెద్దలకు రూ.300, పిల్లలకు రూ.150 చార్జీలుగా నిర్ణయించినట్లు తెలిపారు. రోజూ 35 సర్వీసులు అందుబాటులో ఉన్నాయని, అవసరాన్ని బట్టి పెంచుతామన్నారు. డిపో పరిధిలోని ప్రయాణికులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అధికారులు కోరారు.

చట్టాలపై అవగాహన ఉండాలి

గిద్దలూరు రూరల్: ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని గిద్దలూరు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.మేరిసారా దానమ్మ అన్నారు. కొంగలవీడు రోడ్డులోని అమ్మ ఆశ్రమంలో శనివారం నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా అమ్మ ఆశ్రమంలోని నిరాశ్రయులకు చట్టాల గురించి తెలియజేశారు. ఆశ్రమంలో ఎటువంటి వసతులు అందుతున్నాయి.. ఎలాంటి వసతులు సమకూర్చాలి వంటి విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారికి దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం అక్కడి నుంచి సబ్ జైలును ఆకస్మిక తనిఖీ చేశారు. ఖైదీలకు ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. అమ్మ ఆశ్రమం నిర్వాహకురాలు తిరుపతమ్మ, న్యాయవాదులు రాజ్‌కుమార్, పిచ్చయ్య యాదవ్, కోర్టు సిబ్బంది వరలక్ష్మి, మధు ఉన్నారు.

నగర పంచాయతీ అభివృద్ధికి కృషి చేద్దాం

గిద్దలూరు రూరల్: నగర పంచాయతీ అభివృద్ధికి కృషి చేద్దామని చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య అన్నారు. స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా నగర పంచాయతీలోని 20 వార్డుల్లో పలు అభివృద్ధి అంశాలకు ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా రెండు నీటి ట్యాంకర్లను ప్రారంభించారు. కమిషనర్ వై.రామకృష్ణ, వైస్ చైర్మన్‌లు ఆర్‌డీ రామకృష్ణ, కాతా దీపిక, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దాలి

పొదిలి రూరల్: ఉపాధ్యాయులు పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని మండల విద్యాశాఖ అధికారి ఎం.శ్రీనివాసరెడ్డి అన్నారు. పొదిలి మండలంలోని జువ్వలేరు ప్రాథమిక పాఠశాలలో శనివారం నిర్వహించిన వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం వివిధ అంశాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. చిన్నారుల చేసిన పలు నృత్య ప్రదర్శనలు పలువురిని అలరించాయి. కార్యక్రమంలో సీఆర్‌పీ గాదె వెంకట సుబ్బారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులతో పాటు, విద్యార్థుల తల్లిదండ్రులు ఉన్నారు.

జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి అపూర్వ స్పందన



దర్శి: దివంగత సీఎం వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న మద్దిశెట్టి శ్రీధర్



దర్శి: ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

- దర్శిలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు భారీ ర్యాలీ
- 2024లోనూ వైఎస్ జగనే సీఎం

దర్శి టౌన్: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించినదని, ప్రతి ఒక్కరూ చక్కగా ఆదరించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న నవరత్నాలతో తాము ఎంతో లబ్ధిపొందామని ఆనందం వ్యక్తం చేసినట్లు వైఎస్సార్ సీపీ దర్శి మండల ఇన్‌చార్జి మద్దిశెట్టి శ్రీధర్ పేర్కొన్నారు. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం ముగింపు సందర్భంగా పట్టణంలో శనివారం వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు భారీ ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్ సీపీ దర్శి, తాళ్లూరు మండలాల ఇన్‌చార్జిలు మద్దిశెట్టి శ్రీధర్, రవీంద్రలు ముఖ్య అతిథులుగా ర్యాలీలో పాల్గొన్నారు. స్థానిక గడియారం స్తంభం సెంటర్‌లో దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ దర్శి నియోజకవర్గ అభివృద్ధికి, సంక్షేమ పథకాలు అందించడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ కృషి మరువలేనిదని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తిరిగి 2024లో ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టిని బలపరిచి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకునేందుకు కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. అనంతరం స్థానిక ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని దర్శి నియోజకవర్గంలో విజయవంతంగా నిర్వహించినట్లు చెప్పారు. సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ర్యాలీకి ముందు దద్దాలమ్మ గుడిలో మద్దిశెట్టి రవీంద్ర, శ్రీధర్, నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. వైఎస్సార్ సీపీ తాళ్లూరు మండల ఇన్‌చార్జి మద్దిశెట్టి రవీంద్ర, రాష్ట్ర గ్రీనింగ్ బ్యుటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వైవీ సుబ్బయ్య, దర్శి, తాళ్లూరు, ముండ్లమూరు, కురిచేడు ఎంపీపీలు జీవీస్ అచ్చయ్య, తాటికొండ శ్రీనివాసరావు, ఎస్ఎస్ బ్రహ్మానందరెడ్డి, బెల్లం చంద్రశేఖర్, తాళ్లూరు, దొనకొండ జెడ్పీటీసీలు మారం వెంకటరెడ్డి, సుధాకర్, వైస్ ఎంపీపీలు సోము దుర్గారెడ్డి, కొరివి ముసలయ్య, ఎంఎస్‌జీ నాగార్జున రెడ్డి, మిట్టా కోటిరెడ్డి, జిల్లా యూత్ అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్ రెడ్డి, దర్శి మండల పార్టీ అధ్యక్షుడు వెన్నపూస వెంకటరెడ్డి, రెడ్డి సంక్షేమ సంఘ జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ సంఘ జిల్లా అధ్యక్షుడు బండి గోపాల్‌రెడ్డి, కార్యదర్శి గోను నారాయణరెడ్డి, కౌన్సిలర్లు వీసీరెడ్డి, ఆవుల జ్యోతి శివారెడ్డి, మేడగం మోహన్‌రెడ్డి, మోహన్ బాబు, బాబు, నారాయణరెడ్డి, ముత్తినీటి సాంబయ్య యర్రయ్య, కట్టెకోట హరీష్, దర్శి, తాళ్లూరు, దొనకొండ, ముండ్లమూరు, కురిచేడు జేసీఎస్ కన్వీనర్లు ఎదురు కోటిరెడ్డి, వెంకటేశ్వర్లు, యాడిక శ్రీనివాసరెడ్డి, పోలయ్య, మేడికొండ జయంతి, సుబ్బారెడ్డి, దొనకొండ మాజీ అధ్యక్షుడు నారపరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవప్రసాద్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మార్కాపురం: పట్టణంలోని నాలుగో వార్డులో కౌన్సిలర్, శ్రీశైలం దేవస్థానం ట్రస్టుబోర్డు సభ్యురాలు డాక్టర్ కనకదుర్గ ఆధ్వర్యంలో శనివారం జగనన్నే మాభవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులతో మాట్లాడారు. సంక్షేమ పథకాల గురించి వివరించారు. వారి అంగీకారం మేరకు స్టిక్కర్లు అంటించారు. విలేకర్ల మాట్లాడుతూ ప్రజల నుంచి విశేష స్పందన వస్తుందన్నారు. వైఎస్.జగన్‌మోహనరెడ్డి పథకాలకు ప్రతి ఒక్కరూ ఆమోదం తెలుపుతున్నారన్నారు. పీపుల్స్ సర్వేకు ప్రజల నుంచి మంచి మద్దతు వచ్చిందన్నారు. అనంతరం సర్వే పుస్తకాలను ఆమె ఎమ్మెల్యేకు అందజేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు



లబ్ధిదారులకు కరపత్రాలు అందిస్తున్న కనకదుర్గ



ర్యాలీ నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

జగనన్నే మా భవిష్యత్‌కు అనూహ్య స్పందన

యర్రగొండపాలెం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఈ నెల 7వ తేదీన ప్రారంభించిన జగనన్నే మా భవిష్యత్ మెగా పీపుల్స్ సర్వేకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందని ఆ పార్టీ నాయకులు తెలిపారు. శనివారం స్థానిక రాజీవ్ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఈ సందర్భంగా సర్వే తుది ఫలితాలను ప్రకటించారు. కుల, మత, వర్గ, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారని, నాలుగేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన, ఆయన చేపట్టిన సంక్షేమ పథకాల గురించి చర్చించిన ప్రజలు తిరిగి జగనన్నే అధికారంలోకి రావాలని కోరుకున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో మొత్తం 89,785 గృహాలు ఉన్నాయని, 73,907 గృహాల యజమానులతో సర్వే చేశామని, 47,739 మిస్డ్‌కాల్స్ వచ్చినట్లు వివరించారు. సమావేశంలో ఏఎంసీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ చైర్మన్ ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ సభ్యుడు చేదూరి విజయ భాస్కర్, వాగ్యా నాయక్, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ ఎం.బాలగురవయ్య, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబుల్‌రెడ్డి, బీవీ సుబ్బారెడ్డి, పోలిరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్లు సయ్యద్ జబీవుల్లా, ఎల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, సర్పంచ్‌లు అరుణాబాయి, సుబ్బారెడ్డి, నాయకులు ఎస్.వెంకటరెడ్డి, వై.వెంకటేశ్వరరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఎం.ఆదిశేషు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో ప్రజలందరూ ఆనందంగా ఉన్నారు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, పక్కన వైఎస్సార్ సీపీ నాయకులు

- రాష్ట్రంలో పీపుల్స్ సర్వేలో 1.10 కోట్ల కుటుంబాల మద్దతు
- నియోజకవర్గంలో 59 వేల కుటుంబాలు మద్దతు తెలిపాయి
- ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం టౌన్: రాష్ట్రంలో ఏప్రిల్ 7 నుంచి 29 వరకు దాదాపు 22 రోజుల పాటు నాలుగు సంవత్సరాల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై పీపుల్స్ సర్వే చేశారని, అందులో 1.65 కోట్ల కుటుంబాల్లో 1.50 కోట్ల కుటుంబాలను కలిశారని..అందులో 1.10 కోట్ల కుటుంబాల వారు జగనన్న పాలనకు మద్దతు తెలిపారని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి తెలిపారు. శనివారం తన పార్టీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ రాష్ట్రంలో 7 లక్షల మంది జగనన్న సైన్యం, గృహ సారథులు, సచివాలయం కన్వీనర్లు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలు, కౌన్సిలర్‌లు, కో ఆప్షన్ మెంబర్‌లు, చైర్మన్‌లు, వైస్ చైర్మన్‌లు పీపుల్స్ సర్వేలో భాగంమై ఇంటింటికీ తిరిగి పీపుల్స్ సర్వేలో పాల్గొని ఈ నాలుగేళ్లలో రాష్ట్రంలో సంక్షేమ పాలన, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రతి కుటుంబంతో మాట్లాడారన్నారు. మార్కాపురం నియోజకవర్గంలో 89 వేల కుటుంబాలకు గాను 78 వేల కుటుంబాలను కలిశారని.. అందులో 59,500 కుటుంబాలు మద్దతు తెలిపారన్నారు. దీంతో 69 శాతం మంది కుటుంబాలు జగనన్నకు మద్దతును తెలిపారన్నారు. మిగిలిన సుమారు 11 వేల కుటుంబాలను రెండు రోజుల్లో కలుస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రజలు సీఎం జగనన్నకు మద్దతు తెలిపినందుకు ప్రజలందరికీ ఎమ్మెల్యే కేపీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి షంషీర్ అలీ బేగ్, మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళికృష్ణ, ఏఎంసీ చైర్మన్ జీ.శ్రీనివాసరెడ్డి, చెన్నకేశవ స్వామి ఆలయ చైర్మన్ పీ కేశవరావు, సీహెచ్.శ్రీనివాసులు, పీ.చెంచిరెడ్డి, కౌన్సిలర్లు డాక్టర్ కనకదుర్గ, బుశ్శెట్టి నాగేశ్వరరావు, కొత్త కృష్ణ, ఎం.శ్రీనివాసులు, కె.నగేష్, హర్షితబాబి, షెక్షావలి, ఉత్తమ్, వనజాక్షి, పత్తి రవిచంద్ర, నాళి కొండయ్య, రోజ్‌లిడియా, కాటమయ్య, కరిముల్లా, టీ.సుబ్బారావు పాల్గొన్నారు.

కార్యాలయం మార్పుతో సేవలు మరింత మెరుగు



మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకుడు మద్దిశెట్టి శ్రీధర్

దర్శి టౌన్: ఐసీడీఎస్ ప్రాజెక్టుల పునర్విభజనలో భాగంగా తాళ్లూరు పూర్వ సమితిలో ఉన్న ప్రాజెక్టును దర్శి నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసి నియోజకవర్గంలోని ఐదు మండలాలను కలపడంతో ఐసీడీఎస్ సేవలు మరింత మెరుగయ్యే అవకాశం ఉందని వైఎస్సార్ సీపీ దర్శి మండల ఇన్‌చార్జి మద్దిశెట్టి శ్రీధర్ అన్నారు. దర్శిలో ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. సీడీపీఓ సీహెచ్ భారతి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. వైఎస్సార్ సీపీ నాయకులు మద్దిశెట్టి శ్రీధర్, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ చొరవతో కార్యాలయం ఏర్పాటు త్వరగా జరిగిపోయిందని సీడీపీఓ సీహెచ్ భారతి చెప్పారు. ఎమ్మెల్యేకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. దర్శి మార్కెట్ కమిటీ చైర్మన్ వైవీ సుబ్బయ్య, రాష్ట్ర గ్రీనింగ్ బ్యుటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, దర్శి, తాళ్లూరు, ముండ్లమూరు, కురిచేడు ఎంపీపీలు జీవీస్ అచ్చయ్య తాటికొండ శ్రీనివాసరావు, ఎస్ఎస్ బ్రహ్మానందరెడ్డి, బెల్లం చంద్రశేఖర్, తాళ్లూరు, దొనకొండ జెడ్పీటీసీలు మారం వెంకటరెడ్డి, సుధాకర్, ఏఎంసీ మాజీ చైర్మన్ వెన్నపూస వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీలు సోము దుర్గారెడ్డి, కొరివి ముసలయ్య, ఏసీడీపీఓ అంజమ్మ, సూపర్‌వైజర్లు హేమలత, జ్యోతి, సునీత, అనూరాధ, కమలకుమారి, యశోధ, అనంద లత పాల్గొన్నారు.

పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు

- కుక్కలు, పందుల బెడద లేకుండా చర్యలు తీసుకోనున్న కౌన్సిల్



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ కృష్ణ

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణంలో వివిధ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, ప్రజలకు మౌలిక వసతులు కల్పించేందుకు కౌన్సిల్ చర్యలు తీసుకుంటుందని మున్సిపల్ చైర్మన్ చిర్లంచర్ల బాల మురళీకృష్ణ అన్నారు. శనివారం అమరజీవి పొట్టి శ్రీరాములు కౌన్సిల్ సమావేశం హాల్‌లో మున్సిపల్ అత్యవసర సమావేశాన్ని చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పట్టణంలో కొన్నేళ్లుగా కుక్కలు, పందుల బెడద ఎక్కువగా ఉందని, వాటిపై చర్యలు తీసుకుంటుంటే సంబంధిత పందుల యజమానులు, కుక్కల బెడదపై బ్లూ క్రాస్ సభ్యులు అడ్డుపడుతున్నారని సభలో తెలిపారు. సమావేశానికి హాజరైన వెటర్నరీ డీడీ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ కుక్కల సంతాన అభివృద్ధి నివారణకు వ్యాక్సిన్ ఉందని, అయితే కొందరు కేరళలో శిక్షణ పొంది వివిధ ప్రాంతాల్లో ఉన్నారని వారిని పిలిపించి నివారణకు సభ్యులు, అధికారులు కలసి పరిష్కరిద్దామని తెలిపారు. సంబంధిత కుక్కలను శిక్షణ పొందిన వారు తీసుకెళ్లి వ్యాక్సిన్ చేసి కొన్ని రోజుల తరువాత బయటకు వదిలిపెడతారన్నారు. పందుల వల్ల వ్యాధులు రాకుండా వ్యాక్సిన్ ఉందని, ప్రజలు భయపడాల్సిన పనిలేదని డీడీ తెలిపారు. ప్రత్యామ్నాయంగా నివాసాలకు దూరంగా పెంచుకునేలా యజమానులను ఆదేశించాలని కోరారు. సమావేశంలో వైస్ చైర్మన్ 2 అంజమ్మ శ్రీనివాసులు, కమిషనర్ గిరికుమార్, డీఈ సుభాని, మేనేజర్ శ్రీనివాసన్ పాల్గొన్నారు.

వేడుకగా శివపార్వతుల కల్యాణం

కొనకనమిట్ల: మండలంలోని పెదారికట్ల గ్రామంలో లక్ష్మీ చెన్నకేశవస్వామి, పార్వతి సమేత రాజనగరేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు భక్తుల కోలాహలం నడుమ నిర్వహిస్తున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి శివపార్వతుల కల్యాణం, నందిసేవ కార్యక్రమాలతో పాటు చెన్నకేశవస్వామికి కల్యాణం నిర్వహించారు. ఆయా కార్యక్రమాలకు ఉభయ దాతలుగా నగరంశెట్టి, దమ్మాలపాటి, బొడ్డపాటి, గోపిశెట్టి కుటుంబాలకు చెందిన దంపతులు వ్యవహరించారు.

అసిస్ట్ సేవలు అభినందనీయం



సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

మార్కాపురం: మార్కాపురం ప్రాంతంలో విద్యను ప్రోత్సహించేందుకు గ్రామీణ ప్రాంతాల బాలబాలికలు పాఠశాలలకు వచ్చేందుకు సైకిళ్లు పంపిణీ చేస్తున్న అసిస్ట్ సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రాయవరం అసిస్ట్ ప్రాంతీయ కార్యాలయంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న 130 మంది పేద విద్యార్థినీ, విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. 62 మంది బాలికలు, 68 బాలురు ఉన్నారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కేపీ మాట్లాడుతూ గత సంవత్సరం కూడా పేద విద్యార్థినీ, విద్యార్థులకు అసిస్ట్ సంస్థ సైకిళ్లు ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో అసిస్ట్ డైరెక్టర్ జాస్తి రంగారావు, ఏరియా కోఆర్డినేటర్ రామారావు, అసోసియేట్ డైరెక్టర్ విష్ణుప్రియ, హనుమంతరావు, పలు పాఠశాలల హెచ్ఎంలు పాల్గొన్నారు.

ఉయ్యాలవాడ విగ్రహం ఏర్పాటు చేయాలని వినతి



ఎమ్మెల్యే కేపీకి వినతి పత్రం అందజేస్తున్న రెడ్డి సంక్షేమ సంఘం సభ్యులు

మార్కాపురం టౌన్: మార్కాపురం పట్టణంలో ప్రథమ స్వాతంత్ర్య సమర యోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డికి వినతి పత్రం అందజేశారు. శనివారం ఎమ్మెల్యే నివాసంలో కలసి మాట్లాడుతూ స్వాతంత్ర్య సమర యోధుడి విగ్రహాన్ని ఏర్పాటు చేసే అవసరం ఉందని రెడ్డి సంక్షేమ సంఘం కన్వీనర్ గుంటక సుబ్బారెడ్డి, సభ్యులు విన్నవించారు. మున్సిపల్ కౌన్సిల్ హాల్లో చైర్మన్ చిర్లంచర్ల కృష్ణను కలసి వినతి పత్రం అందజేసి విగ్రహం ఏర్పాటుకు సహకరించాలని కోరారు. నరసింహారెడ్డి, కౌన్సిలర్లు కనకదుర్గ, భాగ్యలక్ష్మి, వనజాక్షి, రామిరెడ్డి, రమణారెడ్డి, చెంచిరెడ్డి, లక్ష్మిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇంటింటా సంక్షేమ వెలుగులు



నాగంపల్లి ఎస్సీ కాలనీలో మహిళలు

కొనకనమిట్ల: అర్హతే ప్రామాణికంగా ఇంటింటా సంక్షేమ పథకాలు అందించే ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ సీపీదేనని ఎంపీపీ మోరబోయిన మురళీకృష్ణయాదవ్, జెడ్పీటీసీ అక్కిదాసరి ఏడుకొండలు అన్నారు. మండలంలోని నాగంపల్లి ఎస్సీ కాలనీ, నాయుడుపేట, ఎస్సీ కాలనీలలో శనివారం 'మా నమ్మకం నువ్వే జగనన్న' కార్యక్రమం నిర్వహించి ఇంటింటికీ తిరిగి వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేసే మంచి పనులను వివరించి ముఖ్యమంత్రి జగనన్న స్టిక్కర్‌లను ఇంటి తలుపులకు అంటించారు. ప్రభుత్వ పాలనపట్ల ప్రజలు నుంచి మంచి స్పందన వచ్చింది. కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ మోరా శంకర్‌రెడ్డి, ఎంపీటీసీ కొండ్రు వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ కోసేటిరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు కరవర్ల డేవిడ్, ఆయా గ్రామాల సచివాలయ కన్వీనర్‌లు, గృహసారథులు పాల్గొన్నారు.

వైఎస్సార్ యంత్ర సేవా పథకంతో మేలు



యంత్రసేవా పథకాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

తాళ్లూరు: డాక్టర్ వైఎస్సార్ యంత్ర సేవా పథకంతో రైతులకు మేలు చేకూరుతుందని వైఎస్సార్ సీపీ తాళ్లూరు ఇన్‌చార్జి మద్దిశెట్టి రవీంద్ర అన్నారు. మండలంలోని మల్కాపురం, రజానగరం గ్రామాల పరిధిలో రైతు మిత్ర గ్రూపులకు కమ్యూనిటీ హైరింగ్ కేంద్రాల ద్వారా గొర్రులు, నాగళ్లు, థైవాన్ స్ప్రేయర్‌లు పంపిణీ చేశారు. గ్రూపునకు రూ.15.04 లక్షల విలువైన 20 నాగళ్లు, 15 గొర్రులు, 5 థైవాన్ స్ప్రేయర్లు అందించారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, సర్పంచి షేక్ వలి, ఎంపీటీసీ ఎం.వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

నేను జగనన్న సేవకుడ్ని

- గడప గడపలో ఎమ్మెల్యే కేపీ



ప్రభుత్వ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

మార్కాపురం: నేను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సేవకుడిని, ఆయన అమలు చేస్తున్న పథకాలు క్షేత్ర స్థాయిలో అందించేందుకు కృషి చేస్తున్నాను. నవరత్నాల్లోని పథకాలతో పేదల జీవితాలలో వెలుగులు వచ్చాయిఅని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం మార్కాపురం మండలంలోని నికరంపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో వర్షం కురుస్తున్నా ఎమ్మెల్యే కేపీ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ అర్హులై ఉంటే ఎవరి ఒత్తిడి లేకుండా నేరుగా పథకంతో లబ్ధిపొందవచ్చని అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాలతో ఆనందంగా ఉన్నారన్నారు. పేదలను ఆర్థికంగా బలోపేతం చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందన్నారు. గ్రామంలో ఉన్న మౌలిక సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. అమ్మ ఒడి, రైతు భరోసా, వైఎస్ఆర్ పింఛన్, జగనన్న విద్యాదీవెన, ఆసరా వంటి పథకాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. ఎమ్మెల్యే కేపీపై పూలుచల్లి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణచెంచిరెడ్డి, జెడ్పీటీసీ బాపన్‌రెడ్డి, ఎంపీటీసీ వేమారెడ్డి, వైఎస్ఆర్ సీపీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి, కృష్ణారెడ్డి, కే శివారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ శ్రీనివాసరెడ్డి, ఎల్లా రెడ్డి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

త్వరలో దివ్యాంగులకు సామగ్రి

దర్శి టౌన్: జిల్లాలోని మార్కాపురం, గిద్దలూరు, యర్రగొండపాలెం, దర్శి నియోజకవర్గాల్లోని దివ్యాంగులకు శ్రీ గురుదేవ చారిటబుల్ ట్రస్ట్, జిల్లా వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం ఆధ్వర్యంలో ఉచితంగా ఊత సామగ్రి అందజేయనున్నట్లు వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతిరెడ్డి గోపాల్‌రెడ్డి తెలిపారు. దర్శిలో భవిత్ కేంద్రంలో దివ్యాంగుల కేంద్రాన్ని ఆయన శనివారం సందర్శించారు. ఐఈఓడీ గోపాలుని సుబ్రహ్మణ్యంతో కలిసి విద్యార్థి తనుశ్రీ నివాసానికి వెళ్లి ఇంటి వద్ద విద్యను పరిశీలించారు. మే 26వ తేదీన మార్కాపురం బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో ఫౌండేషన్, శ్రీ గురుదేవ చారిటబుల్ ట్రస్ట్, వైఎస్సార్ సీపీ దివ్యాంగుల విభాగం సంయుక్తంగా ప్రత్యేక శిబిరం నిర్వహించామని, దివ్యాంగులకు వినికిడి, శారీరిక , బ్లయిండ్ స్టిక్స్ వంటి పరికరాలు ఉచితంగా అందించనున్నట్లు చెప్పారు. దివ్యాంగులు వారి సదరమ్, ఆధార్, రెండు ఫొటోలతో పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ముందుగా తాము నిర్వహిస్తున్న శిబిరం గురించి దర్శిలో వైఎస్సార్‌సీపీ నాయకులు మద్దిశెట్టి శ్రీధర్‌తో కలిసి చర్చించారు. ఆయన వెంట వైఎస్సార్ సీపీ జిల్లా యూత్ అధ్యక్షుడు గొంగటి శ్రీకాంత్‌రెడ్డి, ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు గామిమూటి దేవ ప్రసాద్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీని బలోపేతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న పరిశీలకుడు బంగారు శ్రీనయ్య

గిద్దలూరు రూరల్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని గ్రామ స్థాయిలో మరింత బలోపేతం చేయాలని నియోజకవర్గ పరిశీలకుడు బంగారు శ్రీనయ్య అన్నారు. ఎమ్మెల్యే అన్నా రాంబాబు ఆదేశాల మేరకు జగనన్నే మా భవిష్యత్తు మెగా పీపుల్స్ సర్వే ముగింపు సందర్భంగా పట్టణంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జగనన్నే మా భవిషత్తు కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో ప్రారంభించిన కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వచ్చిందన్నారు. ప్రజల ఆమోదంలో వారి ఇంటి గోడలపై జగనన్న ప్రచార స్టిక్కర్ అంటించినట్లు పేర్కొన్నారు. జగనన్న పాలనలో అన్ని వర్గాల ప్రజలు లబ్ధి పొందారన్నారు. మెగా పీపుల్స్ సర్వే చూసి విపక్షాలు నిస్తేజంలో ఉండిపోయాయన్నారు. ప్రతిపక్షాలకు కంచుకోటలుగా ఉన్న నియోజకవర్గాల్లో సైతం జగనన్నే మా భవిషత్తు కార్యక్రమానికి ప్రజల మంచి స్పందన వచ్చిందన్నారు. వలంటీర్లు, సచివాలయం కన్వీనర్లు, గృహసారథులు కార్యకర్తలు, నాయకుల సమన్వయంతో ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. నగర పంచాయతీ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, వైస్ చైర్మన్ ఆర్‌డీ రామకృష్ణ, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ కోటా నరసింహులు, ఆరు మండలాలల జెడ్పీటీసీలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, నగర పంచాయతీ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.